# Chief Guest at India's Republic Day Celebrations 2023

November 27, 2022

## 2023లో భారత గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథి

నవంబర్ 27, 2022

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్ అధ్యక్షుడు గౌరవనీయ అబ్దెల్ ఫతాహ్ అల్ సిసీ, 2023 జనవరి 26న జరిగే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మన గణతంత్ర దిన వేడుకల్లో అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా పాల్గొనడం ఇదే ప్రథమం.

2. నాగరికతపరంగా మరియు ప్రజల మధ్య విడదీయరాని సంబంధాలపరంగా భారత్ మరియు ఈజిప్ట్ మధ్య సుహృద్భావ, స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తి కానున్నాయి. 2022-23లో జీ20కి భారత్ అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో 'అతిథి దేశం'గా ఈజిప్ట్ ఆహ్వానించబడింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.